స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజుకు ఘన స్వాగతం

విశాలాంధ్ర-శృంగవరపుకోట టౌన్: శాసన మండలిలో అనర్హత వేటు పడి 6 నెలలుగా దూరంగా ఉన్న స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు హైకోర్టులో విజయం సాధించి శాసనమండలిలో అడుగు పెట్టి శాసనమండలంలో పలు సమస్యలపై గళం విప్ప శాసన మండల సమావేశాలు ముగించుకొని తమ అభిమాన నేత శృంగవరపుకోట విచ్చేసిన సందర్భంగా ఆయన అభిమానులు వెంకటరమణ పేట జంక్షన్ వద్ద నుండి భారీ బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. తమ ప్రియతమ నేత ఎస్ కోట దేవి గుడి జంక్షన్ కు చేరుకోగానే అక్కడ అభిమానులు గజమాలతో ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులతో స్వాగతం పలికారు. అందరికీ అభివాదం చేస్తూ బైక్ ర్యాలీతో ఆయన స్వగృహం బొడ్డవర చేరుకున్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు. మండల నాయకులు. ఎంపీపీలు. ఎంపీటీసీలు. సర్పంచులు. పాల్గొన్నారు.

భూసర్వేపై గ్రామసభల్లో వచ్చిన వినతులకు మూడు రోజుల్లో పరిష్కారం

తహశీల్దార్లు, సర్వేయర్లకు కలెక్టర్ ఆదేశాలు

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లాలో గతంలో భూముల రీసర్వే సందర్భంగా నిర్వహించిన గ్రామసభల్లో భూ సమస్యలపై ప్రజల నుంచి వచ్చిన వినతులను మూడు రోజుల్లోగా పరిష్కరించాలని జిల్లాలోని అన్ని మండలాల తహశీల్దార్లను కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆదేశించారు. జిల్లాలో ఇప్పటివరకూ భూసర్వేకు సంబంధించి నిర్వహించిన గ్రామసభల సమాచారాన్ని తక్షణమే అందజేయాలని చెప్పారు. జిల్లాలోని తహశీల్దార్లు, మండల సర్వేయర్‌లతో కలెక్టర్ శనివారం వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి గ్రామసభల్లో వచ్చిన వినతుల పరిష్కారంపై సమీక్షించారు. జిల్లాలో గతంలో భూసర్వే నిర్వహించిన గ్రామాల్లో 502 గ్రామసభలు నిర్వహించగా ఇందులో భూసమస్యలపై 25,222 దరఖాస్తులు అందాయన్నారు. ఇందులో రెవిన్యూ శాఖకు సంబంధించినవి 13,496, సర్వే విభాగానికి చెందినవి 11,726గా చూపిస్తున్నారని, వీటన్నింటినీ బుధవారం లోగా పరిష్కరించాలని ఆదేశించారు. రెవిన్యూ డివిజనల్ అధికారులు స్వయంగా యీ వినతుల పరిష్కారంపై పర్యవేక్షణ చేసి త్వరగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్, డి.ఆర్.ఓ. శ్రీనివాసమూర్తి, సర్వే భూరికార్డుల విభాగం ఏ.డి. రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఈ ఏడాది చెరుకు ధర టన్నుకు రూ.2800

భీమసింగి కర్మాగార ఇన్‌చార్జి ఎండి సన్యాసినాయుడు

విశాలాంధ్ర-జామి: భీమసింగి సహకార చక్కెర కర్మాగారం పరిధిలో ఉన్న రైతులకు ఈఏడాది చెరుకు మద్దతు ధర టన్నుకు రూ.2800గా ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందని కర్మాగార ఇన్‌చార్జి ఎండి వేమల సన్యాసినాయుడు తెలిపారు. శనివారం భీమసింగి కర్మాగారంలోని ఆయన చాంబర్‌లో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019-20 సీజన్‌నుంచి భీమసింగి కర్మాగారం గానుగ ఆపివేయడం జరిగిందన్నారు. స్థానికంగా ఉన్న చెరుకును ప్రతీ ఏడాది సంకిలిలోని ప్యారీ చక్కెర కర్మాగారానికి సరఫరా చేయడం జరుగుతోందన్నారు. గతేడాది9,700 టన్నుల చెరుకును భీమసింగి కర్మాగారంనుంచి సంకిలి ఫ్యాక్టరీకి పంపించడం జరిగిందని, రైతులకు పూర్తిగా పేమెంట్లు చెల్లించడం జరిగిందన్నారు. ఈఏడాది మాత్రం సంకిలి కర్మాగార వ్యవసాయ సిబ్బంది రైతులతో సంప్రదించి చెరుకు విస్తీర్ణం పెంచడం జరిగిందని, దీంతో ఈఏడాది 17,000 టన్నుల చెరుకు వస్తుందని అంచనా వేస్తు న్నారు. అలాగే చెరుకు రైతులు మొక్క తోట 25టన్నులు దిగుబడి వస్తే మద్దతు ధరతోపాటు రూ.133లను అదనంగా సంకిలి యాజమాన్యం సీజన్ అనంతరం చెల్లించడం జరుగుతుందన్నారు. చెరుకు రవాణాకు సంభందించి పూర్తి ఖర్చులను సంకిలి కర్మాగారం భరిస్తుందని వివరించారు. ఈసమావేశంలో సంకలి కర్మాగారంకు చెందిన సిబ్బంది వాసు పాల్గొన్నారు.

గిరి శిఖరం మారికలో వైద్య శిబిరం

-92 మందికి వైద్య పరీక్షలు - వైద్యాధికారిని ధరణి.

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని కరకవలస పంచాయతీ శివారు గిరి శిఖర గ్రామమైన మారిక గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించి 92 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించడం జరిగిందని వేపాడ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి ఏ.ధరణి తెలిపారు. ఈ మేరకు శనివారం వేపాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి ఏ.ధరణి. ఆదేశాను సారం 11కిలో మీటర్ల కాలినడకన వెళ్లి హెల్త్ సూపర్ వైజర్ వి.వెంకటరమణ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ పాత బోయిన ఎర్రయ్యమ్మ సమక్షంలో గ్రామంలో వైద్యశిబిరం నిర్వహించగా 92 మందికి సీజనల్ లో భాగంగా వచ్చే చిన్న చిన్న వ్యాధులకు చికిత్స నిర్వ హించి ఉచితంగా మందులు అందజేశారు. అలాగే నలుగురు పిల్లలకు ఇమ్యునైజేషన్ నిర్వహించారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్స్ సత్యనారాయణ, ఎ.ఎన్.ఎమ్‌లు ఎం.ఎల్.హెచ్.పి.లు పాల్గొన్నారని, వైద్యాదికారిణి ఎ.ధరణి తెలియజేశారు.

శ్రీ సత్య సాయి బాబా 99 జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -మెరకముడిదాం: మెరకముడిదాం మండలం కొండలావేరు పంచాయతీ మధుర గ్రామం బాడాంలో శ్రీ సత్యసాయి బాబా 99 జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు. 800 మంది భక్తులు హాజరై శ్రీ సత్య సాయిబాబా ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో గోపన్నవలస భగీరధీపురం, కొర్లాంగ్రామ, శ్రీ సత్య సాయి బాబా భక్తులు హాజరై ప్రసాదాన్ని స్వీకరించారు. ప్రతి ఏటా శ్రీ సత్య సాయి బాబా జన్మదినం సందర్భంగా శ్రీ సత్య సాయి బాబా మందిరం దగ్గర అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తుంది.అందులో భాగంగా అన్న సమారాధన ఏర్పాటు చేయడం జరిగిందని శ్రీ సత్య సాయి బాబా ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శ్రీ సత్య సాయి బాబా జన్మదినం అనేక సంస్కృత కార్యక్రమాలు చేయనున్నట్లు కమిటీ సభ్యులు తెలియపరిచారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ అన్ని ఏర్పాటు చేశారు.

రోడ్డును మూసేస్తున్న తుమ్మచెట్లతో రాకపోకలకు అంతరాయం

విశాలాంధ్ర -తెర్లాం: మండలంలో కుసుమూరు నందబలగ వెళ్లే బిటి తారు రోడ్డుకు అడ్డుగా ఇరువైపులా తుమ్మ చెట్లు అడవిలా మూసుకు పోవడంతో ఆ గ్రామాలకు ప్రజలు రాకపోకలు చెయ్యాలంటే రహదారిని చూసి చాలా ఇబ్బంది కరంగా మారింది అని వాహన దారులు అంటున్నారు. కుసుమూరు, నందబలగ ప్రజలు తెర్లాం రావాలంటే ఈ దారి నుండే రావాలని, రాత్రి వేళల్లో వాహనాలతో రావాలంటే చాలా ఇబ్బంది కరంగా మారింది అని మరియు రోడ్డు మొత్తం గుంతలు మయంగా మారింది అని ఆవేదన చెందుతున్నారు. పిచ్చి మొక్కలు తొలగించే నాదులే కరువయ్యారు అని, ఆర్ఎమ్‌బి అధికారులు రెండు వైపులా ఉన్న పిచ్చి మొక్కలు తొలగించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

పర్యావరణాన్ని కాపాడుకుందాం

- ఎమ్మెల్యే అదితి పుట్టినరోజు సందర్భంగా మెగా రక్తదాన శిబిరం
- ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలి

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్: స్థానిక విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు పుట్టినరోజు సందర్భంగా టిడిపి కార్యాలయం అశోక్ బంగ్లాలో కార్యకర్తలు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి యువత కార్యకర్తలు అభిమానులు పట్టణ పరిధిలో ఉన్న వివిధ వార్డులు విజయనగరం మండల పరిధిలో ఉన్న గ్రామాల నుంచి అనేకమంది ముందుకు వచ్చి స్వచ్ఛందంగా 303 మంది రక్తదానం చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా టిడిపి మాజీ కేంద్రమంత్రి పోలెట్ బ్యూరో సభ్యులు, మానాస్స ట్రస్ట్ చైర్మన్ పూసపాటి అశోక్ గజపతిరాజు, సునీల గజపతి, స్థానిక ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు రక్తదాన శిబిరాన్ని సందర్శించి రక్తదాతలతో మాట్లాడుతూ వారికి పళ్ళు ఫలహారం ఫ్రూట్ జ్యూస్ అందించి సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి రక్తదాత ఒక ప్రాణదాత అన్నారు రక్తం అనేది ప్రతి ఒక్కరికి అత్యవసర సమయంలో ఎంతో ఉపయోగపడుతుందన్నారు ఈ రక్తం ఎన్నో ప్రాణాలను కాపాడుతుందని అన్నారు. అదేవిధంగా మహిళలకు రక్తహీనత వలన ప్రసవ సమయంలో ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు ప్రతి మూడు నెలలకు లేదా ఆరు నెలలకు ఒకసారి ఇస్తే ఇంకా ఆరోగ్యవంతులుగా తయారవుతారని అన్నారు. ప్రస్తుతం పర్యావరణం అనేక మార్పులకు గురవుతుంది అందువలన మా నాన్న అశోక్ గజపతిరాజు ఎక్కడ మొక్కలను ఎవరైతే పెంచాలనుకుంటున్నారో వారందరూ మొక్కలను తీసుకువెళ్లి వాటిని పెంచాలని కోరారు. మొక్కల వలన మనకు ఆక్సిజన్ శాతం పెరిగి స్వచ్ఛమైన గాలి అందు తుందన్నారు. మానవ మనుగడకు పర్యావరణం ఎంతో అవసరమని అన్నారు ప్రతి ఒక్కరు మొక్కలను పెంచి పర్యావరణాన్ని కాపాడాలని కోరుతున్నామన్నారు. అనంతరం విజయనగరం మండలం పినవేమలి గ్రామంలో ఏబీసీడీ వృద్ధాశ్రమంలో వృద్ధులకు భోజనం ఏర్పాటు చేసి వారికి పండ్లు, రొట్టెలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ కార్యదర్శి, ఎంపీటీసీ రాజేష్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవీపీ రాజు, పట్టణ అధ్యక్షులు రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రసాదుల లక్ష్మీ వరప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు బొద్దల నర్సింగరావు, కార్యదర్శి గంటా పోలినాయుడు, ,వేచలపు శ్రీనివాసరావు, పట్టణ నాయకులు అవనాపు విజయ్, పిల్లా విజయ్ కుమార్, కంది మురళి, విజ్జపు ప్రసాద్ , మహేష్, టిడిపి మహిళా పార్లమెంట్ కార్యదర్శి బేగం, మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల కనకమాలక్ష్మి, రొంగలి రామారావు, మండల నాయకులు మాజీ ఎంపీపీ కంది సాయి జగ్గారావు, మలిచర్ల గ్రామం కొసర శివ , బియ్యాల పేట గ్రామం సర్పంచ్ వడగల అబద్ధం, రామకృష్ణ , సుంకర పేట మాజీ సర్పంచ్ రామునాయుడు, సారిక కి సర్పంచ్ బొబ్బది ఈశ్వరరావు, 15 డివిజన్ ప్రధాన కార్యదర్శి, బిసి సాధికార యాత కార్పొరేషన్ రాష్ట్ర సభ్యులు పట్నాల వెంకటేష్, జిల్లా, నియోజకవర్గ వ్యాప్తంగా అనేక మంది కార్యకర్తలు అభిమానులు రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు.

ప్రభుత్వం గిరిజనులకిచ్చిన భూములు ఇతరులకు విక్రయాలు, లీజులకిస్తే కఠిన చర్యలు

తహశీల్దార్ శ్రీను

విశాలాంధ్ర -బొబ్బిలి: ప్రభుత్వం గిరిజనులు జీవనోపాధి కోసం మంజూరు చేసిన ప్రభుత్వ భూములు సీలింగ్ భూములు అటవీ ఆకులు చట్టం కింద మంజూరు చేసిన భూములు గిరిజనులు భూములపైన పంటలు పండించే జీవనోపాధి పొందాలని ఆ భూములను ఇతరులకు లీజులు అమ్మకాలకు ఇస్తే ఆ భూములను గిరిజనులను తీసుకొని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని కొనుగోలు చేసిన లీజు పేరుతో తీసుకున్న వ్యక్తుల పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేస్తామని తహశీల్దార్ ఎం శ్రీను హెచ్చరించారు. గిరిజనుల భూములను సాగు చేస్తున్న రెండు ట్రాక్టర్లను తహశీల్దార్ ఎం.శ్రీను స్వాధీనం చేసుకు న్నారు.శనివారం. నిమ్మలపాడు కోయి కొండవలస గిరిజన గ్రామానికి చెందిన గిరిజనుల భూములు బాగ వలసకు చెందిన ఇరువురు వ్యక్తులు గిరిజనులపై దౌర్జన్యం చేసి ఆ భూములను చెరువును ఆక్రమణ చేశారని విశాలాంధ్ర దినపత్రిక తో పాటు వివిధ పత్రికల వచ్చిన కథనాల పైన తహశీల్దార్ ఎం శ్రీను ఆక్రమణ జరిగిన భూములను చెరువును పరిశీలన చేశారు. బొబ్బిలి మండలం మండలం నిమ్మలపాడు, కోయికుండవలస గ్రామాల మధ్యలో గతంలో చెల్లువలస, నిమ్మలపాడు కి చెందిన కొంతమంది గిరిజనులకు ప్రభుత్వం డి పట్టాలను మంజూరు చేసిందని ఆ భూములను ఎస్సార్ పేటకు చెందిన అనిల్ కు 99 సంవత్సరాలు లీజు పేరుతో సాలూరు మండలం బాగవలసకు చెందిన ఇంకుల నగేష్, తీళ అప్పారావు (బట్టల అప్పారావు) నిమ్మలపాడు కి చెందిన గిరిజనుల నుండి ఎకరాకు రూ.15 వేలు ఇచ్చి ఆ భూములను కబ్జా చేసినట్లు గిరిజనులు తహశీల్దార్ ఎం శ్రీను కు తెలిపారు. ఆ భూములను చదును చేస్తున్న రెండు ట్రాక్టర్లను గ్రామ రెవెన్యూ అధికారి అప్పలనాయుడు ద్వారా స్వాధీనం చేసుకున్నారు. గిరిజనులకు ప్రభుత్వం ఇచ్చిన భూములను సాగు చేసుకుని జీవనం సాగించాలని, లీజుకివ్వడం అమ్మకాలు చేయడం చట్టరీత్యా నేరమని, ఆ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని గిరిజనుల నుండి లీజు, అమ్మకాల పేరుతో స్వాధీనం చేసుకున్న వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిట్ కేసులు నమోదు చేస్తామని తహశీల్దార్ ఎం శ్రీను హెచ్చరించారు. సోమవారం నిమ్మలపాడు చెల్లివలస కోయి కొండవలస గ్రామాలకు చెందిన డి పట్టా లబదారులు, భూములను లీజు పేరుతో కబ్జా కి పాల్పడిన. ఎస్ఆర్ పురానికి చెందిన అనిల్, బాగా వలస కు చెందిన ఇంకుల నగేష్, తీళ అప్పారావు లు బొబ్బిలి తాసిల్దార్ కార్యాలయానికి హాజరు కావాలని లేనియెడల భూము లు అన్యాక్రాంతం చేసిన విషయంపై కలెక్టర్ వారికి నివేదిక పంపిస్తామని తహశీల్దార్ ఎం శ్రీను విలేకరులకు తెలిపారు. తాసిల్దార్ తోపాటు నిమ్మలపాడు గ్రామ రెవెన్యూ అధికారి పోలి నాయుడు అధిక సంఖ్యలో చెల్లివలస నిమ్మలపాడు కోయకొండవలస కు చెందిన గిరిజనులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకం కార్యక్రమాన్ని పరిశీలించిన కేంద్ర అధికారి

విశాలాంధ్ర-గజపతినగరం: గజపతి నగరంలోని ఎంపీడీవో కార్యాలయము నందు నిర్వహిస్తున్న రూఫ్ వాటర్ హార్ట్ ట్రింగ్ స్ట్రక్చర్ మొక్కల పెంపకం కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వ డిప్యూటీ కార్యదర్శి ఆశిష్ గుప్త శుక్రవారం పరిశీలించి ప్రశంసించారు. కార్యక్రమంలో ఈజిఎస్ డైరెక్టర్ షణ్ముఖరావు. డ్రామా పిడి కళ్యాణ్ చక్రవర్తి. ఏపీడి కిరణ్. ఎజపతినగరం మండల అధ్యక్షురాలు బెల్లాన జ్ఞాన దీపిక. ఎంపీడీవో కళ్యాణి ఉపాధి హామీ పథకం ఏపీవో సిహెచ్ రామారావు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఫీజులకై విద్యార్థులపై ఒత్తిడిచేస్తే చర్యలు తప్పవు

ప్రైవేటు కళాశాలలకు కలెక్టర్ హెచ్చరిక

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ఫీజులు చెల్లించలేదనే కారణంతో విద్యార్థుల కు హాల్ టిక్కెట్లు నిరాకరించడం, తరగతులకు హాజరుకాకుండా అడ్డుకోవడం, ప్రాక్టికల్స్ కు నిరాకరించడం వంటి చర్యలకు పాల్పడే ప్రైవేటు కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ డా.బి.ఆర్. అంబేద్కర్ చెప్పారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల ప్రిన్సిపాల్‌లు, యాజమాన్య ప్రతినిధులతో కలెక్టర్ శనివారం తన ఛాంబర్‌లో సమావేశం నిర్వహించారు. ఆయా విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి తీసుకువచ్చే చర్యలు చేపడితే సహించబోమన్నారు. ఫీజు రీ ఎంబర్స్‌మెంట్ నిధులను రాష్ట్ర ప్రభుత్వం నేరుగా కళాశాలల బ్యాంకు ఖాతాలకే ఫీజు రీఎంబర్స్‌మెంట్ మొత్తాలు జమ చేయడం జరుగుతుందని ఇప్పటికే వెల్లడించిన విషయాన్ని కలెక్టర్ గుర్తుచేస్తూ విద్యార్థుల చదువుకు ఆటంకం కలిగించే చర్యలు చేపట్టవద్దని స్పష్టంచేశారు. జిల్లాలో ఇటువంటి ఘటనలు జరిగినట్లు తమ దృష్టికి వస్తే ఆయా ప్రైవేటు విద్యాసంస్థలపై కఠినమైన చర్యలు వుంటాయని స్పష్టంచేశారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.సేతుమాధవన్, డి.ఆర్.ఓ. ఎస్.శ్రీనివాస మూర్తి, డిగ్రీ, ఇంటర్ కు సంబంధించిన ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల ప్రిన్సిపాల్‌లు, జిల్లా సమన్వయ అదికారులు సమావేశంలో పాల్గొన్నారు.

తెగుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-గజపతినగరం: వరిలో రెల్ల రాల్చు పురుగుపట్ల అప్రమత్తంగా ఉండాలని శనివారం మండ ల వ్యవసాయ అధికారి సిహెచ్ ధనలక్ష్మి వి ఏ ఏ జోష్నా మరియు ప్రమీల లు మండలంలోని లోగిష. తుమ్మిక పల్లి. గ్రామాల్లో వరి పురుగు ఉధృతి గమనించడం జరిగిందన్నారు. రెల్ల రాల్చు పురుగు ఉద్రితిని గమనించడం జరిగిందన్నారు. దీని నివారణకు పొలంలో పురుగు ఉద్రితిని బట్టి మందులు పిచికారి చేయాలని సూచించారు ఈ పురుగు యొక్క లార్వా ముదురు ఆకుపచ్చ. గోధుమ రంగులో ఉండి 3.8 నుండి 5 సెంటీమీటర్లు పొడుగు ఉంటుందని ఆ పురుగు ఉదయం పూట వరి దిబ్బల మొదటలో దాక్కొని సాయంత్రం చీకటి పడిన తరువాత కంకి మీదకి వచ్చి వరి రెక్కలని కత్తిరిస్తుందని అన్నారు. కావున కోతకి సిద్ధంగా ఉన్న రైతులు అందరూ పురుగుమందులను పిచికారి సాయంత్రం పూట చేయించుకోవాలని వ్యవసాయ శాఖ వారు కోరారు.

ఎమ్మెల్సీ ఉపాధ్యాయ ఓటర్లు డ్రాఫ్ట్ నోటిఫికేషన్ విడుదల

తహశీల్దార్ ఎం శ్రీను

విశాలాంధ్ర-బొబ్బిలి: జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశాల మేరకు స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి వివిఎస్‌కే మోహన్ రావు ఆధ్వర్యంలో మండల ఎన్నికల అధికారి తహశీల్దార్ ఎం శ్రీను ఆధ్వర్యంలో శనివారం తహశీల్దార్ కార్యాలయంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ఓటర్ల జాబితాను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల ఉప తాసిల్దార్ గౌరీ శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఆందోళనతో మరణించిన వాలంటీర్ కి ఏఐటీయూసీ నివాళులు

వాలంటీర్ సోదరి మరణం ముమ్మాటికీ కూటమి ప్రభుత్వ హత్యే

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు ఏడు మాసాలు కావస్తున్నా వాలంటీర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలు అమలుచేయక పోవడం, మంత్రులు చెబుతున్నా అబద్దాల వలనే తీవ్రమైన మానసిక ఆందోళనకు గురైన ఓ వాలంటీర్ సోదరి అశువులు బాసిందని, ఇది ముమ్మాటికీ కూటమి ప్రభుత్వ హత్యే అని ఎ.పి గ్రామ, వార్డు సచివాలయ వాలంటీర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ ధ్వజమెత్తారు. శనివారం నగరంలో ఎ.పి గ్రామ, వార్డు సచివాలయ వాలంటీర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నేతృత్వంలో వాలంటీర్లు అందరూ కలిసి గంట స్థంభం నుంచి కన్యకా పరమేశ్వరి ఆలయం మీదుగా స్టేట్ బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ దగ్గర ఉన్న గాంధీ విగ్రహం వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ముఖ్యమంత్రి వాలంటీర్లుకి మీరు ఇచ్చిన మాట నిలబెట్టుకోండి అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బుగత అశోక్ మాట్లాడుతూ వాలంటీర్ వ్యవస్థే లేదని పచ్చి అబద్దాలు చెబుతున్న మంత్రులు మీరు అధికారంలోకి వచ్చాక ఇచ్చిన వేతనంలో 200 రూపాయిలు పేపర్ బిల్లు అని చెప్పి ఎందుకు కటింగ్ చేశారు, రాజీనామా చేసిన వాలంటీర్లు కోసం ఎందుకు కోర్టుకి వెళ్ళారు, వాలంటీర్లు కోసం మీ సాంఘిక సంక్షేమ శాఖ లో ఎందుకు మంత్రిగా కొనసాగుతున్నారు, జూన్, జూలై నెలలో వాలంటీర్లును కొనసాగిస్తాం వాళ్ళని వివిధ ప్రభుత్వ శాఖల్లో పని విభజన చేస్తాం అని ఎందుకు మాటలు చెప్పారని ప్రశ్నించారు. అంటే మీ అధికారం కోసం వాలంటీర్లు మనోభావాలతో ఆడుకోవడం సమంజసం కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2019 లో సచివాలయ వ్యవస్థ కంటే ముందుగానే వాలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతి, యువకులను వాలంటీర్లుగా నియమించి వారు ప్రభుత్వ సంక్షేమ పథకాలను, కార్యక్రమాలను ప్రజల వద్దకు చేరవేడయంలో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదిగా సేవలు చేయడం జరిగిందనీ అందరికీ తెలిసిన విషయమే అని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తె వాలంటీర్లను కొనసాగిస్తాం అని ఇచ్చిన హామీ ఇప్పటి వరకు అమలు చేయకపోవడం వలన వాలంటీర్లు ఆవేదన చెందుతున్నారన్నారు. ఎన్నికల సమయంలో గత ప్రభుత్వ రాజకీయ నాయకులు ఒత్తిడి చేసి బలవంతపు రాజీనామాలు చేయించడం వల్ల చాలా మంది వాలంటీర్స్ ఒత్తిళ్ళకి తట్టుకోలేక బలవంతంగా రాజీనామాలు చేసారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని మరచిపోకుండా వాలంటీర్స్ అందరికి ఉద్యోగ భద్రత కల్పించాలని, గౌరవ వేతనం రూ.10 వేలు ఇప్పించాలని, గత 6 నెలలుగా బకాయి ఉన్న గౌరవ వేతనాన్ని విడుదల చేయించాలని, రాజకీయ ఒత్తిళ్లతో రాజీనామా చేసిన వాలంటీర్లను మన్నించి తిరిగి విధుల్లో కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాము. వాలంటీర్లుకి న్యాయం జరగకపోతే ఏఐటీయూసీ వాలంటీర్లకు అండగా నిలబడి వాళ్ళకి న్యాయం జరిగే వరకూ దశల వారీ పోరాటాలకు కార్యా చరణతో వెళ్ళక తప్పదనీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎస్ రంగరాజు, యూనియన్ జిల్లా కన్వీనర్ రవీంద్ర, కో- కన్వీనర్లు ఆదిత్య, అచ్యుత కుమారి, బాలు, మణికంత, సురేష్ , వార్డు, గ్రామ సచివాలయాల వాలంటీర్లు పాల్గొన్నారు.

గ్రీన్‌క్లబ్ చొరవకు వీసీ, మాజీ వీసీ అభినందనలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సెంచూరియన్ యూనివర్శిటీ ఛాన్సలర్ డా. జి.ఎస్.ఎన్.రాజు, ఆంధ్ర విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ డాక్టర్.ఎం.శశి,ప్రొఫెసర్, శనివారం రీసెర్చి అడ్వయిజర్ కమిటీ సమా వేశంలో భాగంగా జెఎన్‌టియు గురజాడను సందర్శించారు. జెఎన్‌టియు గురజాడలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వారికి ఇంచార్జి వైస్ ఛాన్సలర్ ఆచార్య. డి.రాజ్యలక్ష్మి, రిజిస్ట్రార్ ఆచార్య.జి.జయసుమ తెలియజేశారు. ఈ సందర్భంగా జెఎన్‌టియు గురజాడ హరిత ప్రాంగణ కార్యక్రమంలో భాగంగా గ్రీన్ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమంలో వారు పాల్గొని విశ్వవిద్యాలయం సుందరంగా తీర్చిదిద్దడంలో గ్రీన్ క్లబ్ చొరవను అభినందించారు.

పురుగు మందు తాగి మహిళ మృతి

విశాలాంధ్ర-బాడంగి: మండలం గొల్లలపేట గ్రామానికి చెందిన రాపాక గౌరమ్మ(55) పురుగుల మందు తాగడంతో శనివారం మృతి చెందిందని ఎస్ఐ తారకేశ్వరరావు తెలిపారు. ఆ గ్రామానికి చెందిన కల్లాల్లో ఈనెల 14న ఆమె పురుగుల మందు తాగింది, ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు బాడంగి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ చికిత్స కోసం తరలించారు. అక్కడినుంచి మెరుగైన చికిత్స కోసం విజయనగరం తరలించగా ఈరోజు వరకు చికిత్స పొందుతూ మృతి చెందిందని ఆయన తెలిపారు. మృతురాల భర్త అంతకుముందే చనిపోవడంతో అన్నయ్య రాపాక గౌరీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నమని ఆయన తెలిపారు.

యూటిఎఫ్ మండల అధ్యక్షులుగా నారాయణ

విశాలాంధ్ర -శృంగవరపుకోట టౌన్: పట్టణంలోని ఎంపీపీ పాఠశాలలో ఎస్ కోట మండల అధ్యక్షుడు ఎంవిఏ ఎస్ నారాయణ అధ్యక్షతన నిర్వహించిన యూటీఎఫ్ మండల కౌన్సిల్ సమావేశం నూతన మండల కమిటీ ఎన్నిక నిర్వహించడం జరిగిందని జిల్లా ప్రధానకార్యదర్శి జెఏవిఆర్ కే ఈశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల కొరకు ఎన్నికల అధికారిగా జిల్లా కార్యదర్శి జివి రమణ, ఎన్నికల పరిశీలకులుగా జెఏవిఆర్ కెఈశ్వరరావు వ్యవహరించారని ఈ ఎన్నికలలో మండల గౌరవ అధ్యక్షులుగా వి ఈ సత్యనారాయణ, వి ఎస్ దేముడు, మండల అధ్యక్షులుగా ఎంవి ఏఎస్ నారాయణ, ప్రధాన కార్యదర్శిగా ఏ శ్రీనివాస్,ఉపాధ్యక్షులుగా ఏవి లక్ష్మిడి తిరుపతిరావు, కోశాధికారిగా ఏ రాము మరియు ఇతర కార్యవర్గ సభ్యులను జిల్లా కౌన్సిలర్లుగా సిహెచ్ అప్పలనాయుడు, గూనూరు వెంకటరావు, టీవీ సత్యవతి,ఎం. కొండల రావు,జి. అరుణ కుమారి, టి ఏ ఎన్ సత్యారావులను, ఏకగ్రీవంగాఎన్నుకున్నారన్నారు ఎన్నికైన నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేసి భవిష్యత్తు కార్యాచరణ పోరాటాలలో జిల్లాటీ రాష్ట్ర పిలుపుమేరకు అందరూ పాల్గొని కార్యవర్గ సభ్యులంతా పనిచేయాలని సూచించారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో యుటిఎఫ్ బలపరిచినటువంటి పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీమతి గోరంట్ల విజయ గౌడ్ గారిని గెలిపించడానికి అందరూ కృషి చేయాలని కోరారు. ..

చీటీల పేరుతో ఘరానా మోసం

- 30 కోట్లకు కుచ్చు టోపీ - ఆందోళనలో బాధితులు

విశాలాంధ్ర-భోగాపురం: చీటీల పేరుతొ ఘరానా మోసానికి పాల్పడిన సంఘ టన భోగాపురం గ్రామంలో చోటుచేసుకుంది. భోగాపురం గ్రామానికి చెందిన తిరుమరెడ్డి మురళి గత 15ఏళుగా చీటీల వ్యాపారం చేస్తున్నాడు. భోగాపురం గ్రామం తోపాటు చుట్టూ ప్రక్కల వందల మంది గ్రామస్తులు ఇతని దగ్గర చీటీలు కట్టేవారు. పాచిపనులు చేస్తున్నవారు నుండి ఉద్యోగులు, వ్యాపారులు అందరు లక్ష నుంచి 15 లక్షల వరకు చీటీలు వేస్తున్నారు. చీటీలు కట్టడం పూర్తయిన తరువాత డబ్బులు ఇవ్వకుండ వడ్డీ ఇస్తానని ఆశ చూపించి ఎవ్వరికి డబ్బులు ఇవ్వకుండా కథ నడిపాడు. ఇలా అందరిని నమ్మించి కోట్ల రూపాయలు దోచేశాడు. ఇంకా మోసం చేయడం కుదరదని తెలిసిన తర్వాత పురుగుల మంది త్రాగి ఆత్మహత్య యత్నం చేసుకున్నట్టు నటించాడు. హాస్పిటల్ నుంచి వచ్చిన తరువాత పెద్ద మనుషుల వద్ద పంచాయతీకి వచ్చి అందరికి డబ్బులు ఇవ్వడానికి కొంత సమయం ఇవ్వమని ప్రాధేయపడి ఈలోగా అన్ని సర్దుకొని బుధవారం మొత్తం కుటుంబాన్ని తీసుకొని పరారయ్యాడు. ఈ మోసగాడు కనబడకపోయేసరికి బాధితులు పోలీసులను ఆశ్రయిస్తున్నారు. ఇప్పటివరకు డబ్బులు వస్తాయన్న ఆశతో ఉన్న వందలమంది బాధితులు ఆందోళన చెందుతున్నారు. సంపాదించిందంతా వాడికే ఇచ్చి మేము మోసపోయామని బాధితులు అంటున్నారు.

కోట్ల రూపాయలు డబ్బు ఏమైనట్టు ?

గత మే నెలలో మురళి కుటుంబంతో సహా హైదరాబాద్ వెళ్లాడని, ఇక్కడ అన్యాయంగా సంపాదించినా కోట్ల రూపాయల డబ్బు బంగారం అక్కడ ఉన్న బంధువుల దగ్గర దాచి ఉంటాడని బాధితులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. చీటీల ద్వారా సంపాదించిన డబ్బుతో పొలాలు, ఇల్లు, బంగారు ఆభరణాలు కొనుక్కొని, పిల్లలను కార్పొరేట్ పాఠశాలల్లో చదివించుకొని హై క్లాస్ జీవితాన్ని అనుభవిస్తూ మా అందరిని అంధకారాంలోకి నెట్టాడని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘరానా మోసగాడిపై సమగ్ర విచారణ చేపట్టి అన్యాయంగా సంపాదించిన ధనాన్ని కక్కించి కఠినంగా శిక్షించాలని బాధితులు కోరుతున్నారు.

26న కలెక్టరేట్ వద్ద ధర్నాను విజయవంతం చేయాలి
సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్

విశాలాంధ్ర-గంట్యాడ : కేంద్ర ప్రభుత్వ విధానాలపై 26న కలెక్టరేట్ వద్ద ధర్నాను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కే సురేష్ పిలుపునిచ్చారు లక్కిడం బుడత నాపల్లి జంక్షన్లో ఉన్న ఆటో కార్మికులతో సురేష్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని ఎన్డీఏలో భాగస్వామిగా ఉన్న టిడిపి ప్రభుత్వం కూడా అదేవిధం గా అవలంబిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు కేంద్ర ప్రభుత్వ విధానాలకు దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు విశాఖ స్టీల్ ప్లాంట్ సహా భారీ పరిశ్రమలు గనులు కారు చౌకగా కార్పొరేటర్లకు బిజెపి ప్రభుత్వం కట్టబెడుతుంది అన్నారు ఈపీఎఫ్ పెన్షన్ కనీసం 9000 ఇవ్వాలని అన్నారు ధర్నాకు అధిక సంఖ్యలో హాజరుకావాలని అనంతరం కరపత్రాన్ని విడుదల చేశారు.

అవినీతి అధానీని అరెస్టు చెయ్యాలి: సీపీఎం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సౌర విద్యుత్ కొనుగోలులో 2029 వేలకోట్లు ఆయా రాష్ట్ర అధికారులకి లంచాలు ముట్టచెప్పి నట్లు అమెరికా కోర్టులో ఆరోపణలు ఎదుర్కుంటున్న అదాని గ్రూప్ అధినేత గౌతం అధాని ని తక్షణమే అరెస్టు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రెడ్డి శంకరరావు డిమాండ్ చేశారు. శనివారం సీపీఎం పార్టీ కేంద్ర కమిటి పిలుపు మేరకు కోటవద్ద నిరసన కార్యక్రమము జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైవిధంగా వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ0గా అవినీతికి పాల్పడిన ఆదానిని అరెస్టు చేయకుండా రెండు వారాల తరువాత దర్యాప్తు చేస్తామని కేంద్రం చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. తక్షణమే అధానితో రాష్ట్రంలో చేసుకున్న ఒప్పందాలన్ని తక్షణమే రద్దు చేయాలని,అలాగే అవినీతికి పాల్పడిన వారిపై కేసులు పెట్టి అరెస్టు చెయ్యాలని, తక్కువ ధరకు విద్యుత్ నిప్రజలకు ఇప్పించేలా చెయ్యాలని, అదానీ స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని డిమాండు చేశారు. రాష్ట్రం లో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ,కేంద్రంలో మోడీ ప్రభుత్వం అదానీ కు అండగా ఉన్నాయని రాష్ట్రంలో టీడీపీ, వైసిపి, జనసేన అదానీ అరెస్టుకు డిమాండ్ చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి రమణమ్మ, హరీష్, రంథ శ్రీను, డి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రంలో ప్రత్యేక ఓటరు నమోదు

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్: విజయనగర వ్యాప్తంగా అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక ఓటరు నమోదు ప్రక్రియ కొనసాగుతోంది. పలు పోలింగ్ కేంద్రాల వద్దకు విజయనగరం నగర పాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య చేరుకొని ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించారు. బూత్ లెవెల్ అధికారికి, ఇతర సిబ్బందికి ఓటరు నమోదు ప్రక్రియపై తగు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఇందుకోసమై రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో, జిల్లా కలెక్టర్ సూచనలతో శనివారం, ఆదివారం అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక ఓటరు నమోదు ప్రక్రియ చేపడుతున్నామన్నారు. ఫారం 6,7,8 పోలింగ్ కేంద్రాలలో లభిస్తాయని కొత్త ఓటర్లుగా నమోదు కావడం, అలాగే మార్పులు చేర్పులకు కూడా అవకాశం ఉంటుందన్నారు. మరణించిన వారి పేర్లను ఓటరు జాబితా నుండి తొలగింపును కూడా చేపడతారన్నారు. అలాగే ఒక నియోజకవర్గ నుండి మరొక నియోజకవర్గానికి పేరు మార్పు చేసుకోవాలన్న అవకాశం ఉంటుందన్నారు. కావున ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎంఈఓ చినదుంగాడ పాఠశాల సందర్శన

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని చినదుంగాడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖాధికారి జి. జగదీశ్వరరావు శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలు, తరగతి గదులు,కిచెన్ గార్డెన్ పరిశీలించిన అంతరం విద్యార్థులతో తెలుగు, ఇంగ్లీష్ చదివించడం రాయించడం, అంకెలు, సంఖ్యలు, చతుర్విధ ప్రక్రియలు చేయించడం, వర్క్ బుక్స్,పరిశీలించారు.అలాగే శ్రీమతి డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం మొదలగునవి పరిశీలించిన సంతృప్తం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

తేజస్వికి అభినందనలు

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో చుక్కవలస గ్రామానికి చెందిన టిడిపి పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మురళి శనివారం కలిసిన విలేకర్ల తో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక, సంస్కృతి కమిషన్ చైర్మన్ పొడపాటి తేజస్వి పదవీ బాధ్యత స్వీకరణ విజయవాడ హరిత బెర్మ్ పార్కులో జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి శాసనసభ్యులు ఆర్ వి ఎస్ కే కే. రంగారావు (బేబీ నాయన)తో పాటు టిడిపి రాష్ట్ర జనరల్ సెక్రటరీ మురళి మర్యాద పూర్వకం గా కలసి పుష్ప గుచ్ఛాలు అందజేశారు అని మురళి విలేకరులతో తెలిపారు.

గ్రంధాలయానికి పోటీ పరీక్షల పుస్తకాలు వితరణ



విశాలాంధ్ర-గజపతినగరం: గజపతి నగరం శాఖా గ్రంధాలయానికి శనివారం కందుల చిన్నయ్య స్వామి కే గురుమూర్తి, పాఠకులు విద్యార్థిని విద్యార్థులకు పోటీ పరీక్షలకు అవసరమగు డీఎస్సీ గ్రూప్స్ ఎస్సై కానిస్టేబుల్స్ బ్యాంకు ఆర్ఆర్బి కు సంబంధించి నటువంటి పోటీ పరీక్షల పుస్తకాలు ప్లాంకులు15వేల విలువచేసే వి స్థానిక గ్రంథాలయ అధికారి యజ్జల స్వప్న కు అందజేశారు. ఈ విషయమే స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి వారికి లిఖిత పూర్వకంగా తెలియజేయడమైందని తెలియచేయడం అయిందని గ్రంథాల అధికారి పత్రిక ముఖంగా తెలిపారు

ఘనంగా సత్య సాయి దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-చీపురుపల్లి: శ్రీ సత్య సాయి 99వ జయంతి ఉత్సవ వేడుకలను సత్యసాయి సేవా కమిటీ ఆధ్వర్యంలో శనివారం నాడు చీపురుపల్లి లో ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా సాయి భక్తులు చీపురుపల్లి లో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతర ఆంజనేయ పురం ప్రాంతంలో గల సాయి దేవాలయం వద్ద భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో సుమారు 2000 మంది భక్తులు పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు. శ్రీ సత్యసాయి సేవ కమిటీ ఆధ్వర్యంలో జరిపిన కార్యక్రమంలో పలువురు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సత్య సాయిబాబా జయంతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి: ప్రపంచ ప్రసిద్ధి చెందిన శ్రీ పుట్టపర్తి సత్య సాయి బాబ 99 వ జయంతి వేడుకలు బొబ్బిలి పట్టణంలో గల పుల్ బాగ్ రోడ్డులో ఉన్న సత్య సాయిబాబ ఆలయంలో శ్రీ సత్య సాయి బాబా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయిబాబా జయంతి వేడుక లకు మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు హాజరై సత్య సాయిబాబా కి ప్రత్యేక పూజలు చేసి దర్శించు కున్నారు.అనంతరం ఆలయంలో పలువురు పేదలకు ఆయన చేతులు మీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళికృష్ణరావు, సత్యసాయి సేవా సమితి సభ్యులు ఉన్నారు.

విజయం సాధించేందుకు 3 అంశాలు అవసరం
జిల్లా జడ్జి సాయి కళ్యాణ్ చక్రవర్తి

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్: జీవితంలో విజయం సాధించాలంటే దృఢసంకల్పం,అంకితభావం, క్రమశిక్షణ వంటి మూడు అంశాలు అవసరమని జిల్లా జడ్జి సాయి కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. జీవితంలో విజయం సాధించడానికి ఈ మూడు అంశాలు మనలో ఉన్నప్పటికీ విజయం సాధించడంలో ఎన్నో అవరోధాలు, ఆటంకాలు ఎదురవుతుం టాయని వాటిని ధైర్యంతో ఎదిరించి నిలిచేవాడే జీవితంలో పూర్తిస్థాయిలో విజయం సాధిస్తాడని జిల్లా జడ్జి తెలిపారు. జన విజ్ఞాన వేదిక జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం ఆనందగజపతి ఆడిటోరియంలో సామాజిక అవగాహన-జీవన నైపుణ్యాలు అన్న అంశంపై విద్యార్థులకు ఒక్కరోజు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా జడ్జి సాయి కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ దృఢసంకల్పం,అంకితభావం, క్రమశిక్షణ ఉన్నవారు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించడంతోపాటు సమాజానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటారని పేర్కొన్నారు.విజయం అంటే ఉద్యోగం సాధించడమే కాదని, జీవితంలో విజయం అనేది ఏ రూపంలో అయినా సాధించవచ్చని తెలిపారు.లక్ష్యసాధనలో ఓర్పు, సహనంతో పాటు మనం కచ్చితంగా సాధించగలమని మనపై మనకు నమ్మకం ఉండాలని అన్నారు. ఇవన్నీ కలిగిన వ్యక్తి తప్పకుండా జీవితంలో విజయం సాధించక తప్పదని అన్నారు. జిల్లా అదనపు జడ్జి కే.నాగమణి మాట్లాడుతూ పిల్లలకు ముందుగా తప్పు,ఒప్పులు నేర్పించేది తల్లిదండ్రులని, పిల్లలు చిన్న వయసులో తెలియక తప్పు చేస్తే అది తప్పని ముందుగా మందలించేవారు తల్లిదండ్రులేనని పేర్కొన్నారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం కలలు కనాలి అనేవారు,ఆ కలల్లో పెద్ద కలలుగా ఐఏఎస్,ఐపీఎస్ వంటివి సాధించాలని అనుకుంటే గ్రూప్ వన్-1,2 వంటి కలనైనా సాధించుకునేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. జన విజ్ఞానానికి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వి.బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ శాస్త్రీయ దృక్పదమే లక్ష్యంగా ఆవిర్భవించిన జనవిజ్ఞాన వేదిక ప్రజల్లో అంధ విశ్వాసాలకు వ్యతిరేకంగా పోరాటం చేయడంతో పాటు విద్యార్థులలో నైతిక విలువలు, సామాజిక బాధ్యతలపై అవగాహన కల్పించే దిశగా కృషి చేస్తుందని స్పష్టం చేశారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు రమేష్ రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం.వి.ఆర్ కృష్ణాజి, డాక్టర్ ఎంవిఎన్ వెంకట్రావు,రాష్ట్ర సమతా విభాగం అధ్యక్షురాలు సుజాత, ట్రైబల్ యూనివర్సిటీ ఏవో ఎన్వీఎన్ సూర్యనారాయణ,జాతీయ నాయకులు గంద్రేటి లక్ష్మణరావు, డీఎస్పీ శ్రీనివాసరావు,జిల్లా అధ్యక్షుడు ఎరుకొండ ఆనంద్, జిల్లా ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రాష్ట్ర సాంస్కృతిక విభాగం కన్వీనర్ గంద్రేటి శ్రీనివాసరావు,జెవివి నగర అధ్యక్షుడు షిణగం శివాజీ,నగర ప్రధాన కార్యదర్శి పి.షణ్ముఖరావు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మనిర్భర నిధి కార్యాచరణ ప్రక్రియను వేగవంతం చేయాలి : కమిషనర్ పల్లి నల్లనయ్య

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్: ప్రధానమంత్రి వీధివిక్రయదారుల ఆత్మనిర్భర నిధి కార్యాచరణ ప్రక్రియను వేగవంతం చేయాలని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య కమ్యూనిటీ ఆర్గనైజర్లకు ఆదేశించారు. స్వనిధి, స్వాభిమానం కూడా అనే కార్యక్రమం 15 రోజులపాటు సచివాలయాలు పరిధిలో నిర్వహిస్తున్నారు. డిసెంబర్ 4తో ఈ కార్యక్రమం ముగుస్తుంది. రోజుకి ఐదు సచివాలయాలు చొప్పున ఆయా పరిధిలో ఉన్న వీధి విక్రదారుల యొక్క సమగ్ర సమాచారంతో పాటు పెండింగ్ రుణాలను అందజేయడం వంటి అంశాలను ఈ కార్యక్రమంలో పొందుపరిచారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ వీధివిక్రయ దారుల ద్వారా డిజిటల్ లావాదేవీలు చేయించుట మరియు మొబైల్ యాప్ డౌన్లోడ్ చేయించుటకు ఉద్దే శించి స్వనిధి కూడా స్వాభిమానం కూడా అనే కార్యక్రమాన్ని ప్రభుత్వం రూపొందించిందన్నారు. 15 రోజులపాటు ఈ కార్యక్రమాన్ని నగరవ్యాప్తంగా చేపట్టి చిరు వ్యాపారులను చైతన్య పరచాలని చెప్పారు. కేంద్ర సామాజిక భద్రతా పథకాల నందు వీధి వ్యాపారులను వారి యొక్క కుటుంబ సభ్యుల వివరాల నమోదు ప్రక్రియను వేగవంతం చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిఆర్ఓ సింహాచలం, సిటీ మిషన్ మేనేజర్ సన్యాసిరావు తదిత రులు పాల్గొన్నారు.

గౌతం అదానీని తక్షణమే అరెస్టు చేయాలి
సిఐటియు ఆధ్వర్యంలో నిరసన

విశాలాంధ్ర-దత్తిరాజేరు : గౌతం అదాని నీ తక్షణమే అరెస్టు చేయాలని సిఐటియు ఉపాధ్యక్షులు లక్ష్మి ఆధ్వర్యంలో శనివారం మానాపురం సంత తోట వద్ద నిరసన తెలియజేసారు. ఈ సందర్భంగా ఆమె మాటాడుతూ సౌర విద్యుత్ ఒప్పందాల సందర్భంగా అవినీతికి పాల్పడి మన రాష్ట్ర అత్యున్నత నాయకులకు ఇతరులకు ముడుపులు చెల్లించినందున అవినీతికి పాల్పడినట్లు అమెరికాలో కేసులు నమోదు అయ్యాయిని స్వతంత్ర దర్యాప్తు నిర్వహించి కేంద్ర ప్రభుత్వం ఆదానిపై తగు చర్యలు తీసుకునే విధంగా చూడాలని, అలాగే మన రాష్ట్రంతో సెకీచేసిన ఒప్పందాలను తక్షణమే రద్దు చేయాలని, మన దేశం అన్ని దేశాల కన్నా మంచి పేరు తెచ్చుకున్న దేశమని ఊదరగొట్టి మన దేశాన్ని చూసి ప్రపంచం నేర్చుకుంటుందని అనేక సందర్భాల్లో ప్రధానమంత్రి మోడీ అన్నారని . ఈ నిర్వాకంతో ప్రపంచమంతా మన దేశం పరువు పోయిందని టాక్స్ లు మినహాయింపు ,రాయితీలు ప్రకటించడం ,అప్పులు రద్దు చేయడం వంటి పనులు చేపట్టడం మనకు తెలిసినదేనని అందువల్ల మోడీ ప్రభుత్వం ఆదానికి కొమ్ము కాయ కుండ అరెస్టు చేయించి దేశం పరువు కాపాడాలని ఆమె డిమాండ్ చేశారు. అలాగే జగన్ ప్రభుత్వం ఆదాని కంపెనీ కి 11,000 ఎకరాల భూమి అప్పగించిందని స్మార్ట్ మీటర్లు, డేటా సెంటర్లు, పంపు స్టోరేజ్ విద్యుత్ సంస్థలు గంగవరం పోర్టులతో ఒప్పందం కుదిర్చిందని తక్షణమే చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఈ ఒప్పందం రద్దు చేయాలి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈ అంశంపై నిలదీసిన సందర్భాలు ఉన్నాయి కానీ ఇప్పుడు గట్టిగా నిలబడకుండా ఉన్నారని , జనసేన వైసిపి, టిడిపి, బిజెపి పార్టీలు రాష్ట్రంలో స్పష్టమైన వైఖరి తీసుకొని అరెస్టు చేయాలని డిమాండ్ చేయట్లేదని అన్నారు.కావున రాష్ట్ర ప్రజలకు నష్టం చేసిన ఈ వ్యవహారంపై స్పష్టమైన వైఖరి ప్రకటించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎల్ దాలినాయుడు, ఈశ్వరరావు, రాంబాబు, బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సత్యసాయిబాబా జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-జామి: భగవాన్ శ్రీసత్యసాయిబాబా 99 వ జన్మదిన వేడుకలు శనివారం మండల కేంద్ర మైన జామి పెద్ద వీధిలో వున్న సత్య సాయి భజన మండలం లో ఘనంగా నిర్వహించారు. వేకువజామున గ్రామ పురవీధుల్లో సాయి భక్తులు నగరసంకీర్తన నిర్వహించి అనంతరం సాయి వ్రతాలు చేసారు. అనంతరం అభిషేకాలు నిర్వహించారు. ఈసందర్భంగా బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భారీ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా భజన మండలి కన్వినర్ కాపుగంటి సూర్యప్రకాశరావు మాట్లాడుతూ బాబా జన్మదిన సందర్భంగా పేదలకు దుప్పట్లు,చీరలు పంపిణీ చేయడం జరిగింది. బాబా చిత్రపటం ను పురవీధుల్లో పల్లకీ సేవ నిర్వహించి నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు విన్నకోట సీతారామయ్య, చుక్క వెంకటరావు, సూరిబాబు, దోరగురునాధరావు, రేపాకరామారావు, సురతా శ్రీనివాసరావు, కాకర శ్రీనివాసరావు,నాయుడు, నరిశింగరావు, మరియు సాయి భక్తులు తదతరులు పాల్గొన్నారు.

వంగర : సత్యసాయి 99 వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మండలంలో కొట్టిశ,మెట్ట మగ్గూరు తదితర గ్రామాల్లో బాబా వేడుకలను నిర్వహించి,అన్న సమారాధన కార్యక్రమంను నిర్వహించారు. ఆయన జన్మదినం సందర్భంగా కొట్టిశ గ్రామం లో సత్యసాయి మందిరంలో ఎంపీపీ ఉత్తరావెల్లి సురేష్ ముఖర్జీ జ్యోతి (వెలిగించి)ప్రజ్వలన చేసి 99 వ జయంతి కేకు ను కట్ చేసి విద్యార్థులకు బహుమతులు ప్రదానంచేశారు. అదేవిధంగా మెట్ట మగ్గూరు గ్రామంలో అరటి కట్ల సత్యన్నారాయణ బాబా చిత్ర పటానికి పూల మాల వేసి,జ్యోతిని వెలిగించి ఘనంగా వేడుకలను జరిపించటమే కాకుండా గ్రామస్థులు అందరూ పూజలు నిర్వహించి, భక్తులకు అన్న సమారాధన స్వయంగా చేశారు.కొట్టిశగ్రామంలో బాబాపూజలు చేసినఅనంతరంఈ సంద ర్భంగా ఎంపీపీ సురేష్ ముఖర్జీ మాట్లాడుతూ మానవ సేవే మాధవసేవ , అణాలు కన్న గుణాలు మిన్న అనే మొదలగు బాబా వాక్యాలు(సూక్తులు)ను గుర్తు చేస్తూ మానవతా విలువలు పరి రక్షించాలని తెలియ జేశారు .ఈరోజు వేకువ జామున సుప్రభాతం , నగరి సంకీర్తన భజన కార్యక్రమాలు చేసి తదుపరి 99వ బాబా వారి అభిషేకాలు జరిపినట్లు వివరించారు. అనంతరం స్వామి వారి ప్రసాదం పంపిణీ జరిగింది. కార్యక్రమములో బాల వికాస్ గురువు సత్యవతి (ఉమసాయి), కృష్ణశర్మ పంతులు భాస్కరరావు గురుస్వా మి, మగ్గూరు సర్పంచ్ పొలిరెడ్డి రమేష్ స్వామి మాలలో, బాలవికాస్ విద్యార్థులు, సాయి యూత్ సభ్యులు, సాయిభక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రజలంతా జియో టాకింగ్‌కు సహకరించాలి
ఎంపీడీవో రామకృష్ణ

విశాలాంధ్ర-బాడంగి: మండలం లో ముగడ గ్రామపంచాయతీలో సచివాలయం పరిధిలో మెగా డ్రైవ్ క్యాంప్ శనివారం నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు.. దీంట్లో ప్రధానంగా ఎంపీ సీఐ ఇనాక్టివ్ గా ఉన్న అకౌంట్స్ ని యాక్టివ్ అకౌంట్స్ గా మార్చే ప్రక్రియలో భాగంగా మరియు హౌస్ ఓల్డ్ జియో టాకింగ్ చేయడం జరిగిందని అన్నారు. స్వర్ణ స్వర్ణ .గ్రామపంచాయతీలో అసెస్మెంట్ ఐడెంటిఫికేషన్ మరియు అలాగే వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ చేస్తున్నటువంటి ఫోటో క్యాప్షన్ విధానంలో ప్రధానంగా ఈ అంశాల పైన మెగా డ్రైవ్ నిర్వహించడం జరిగిందని అన్నారు. దీనివలన రిపోర్ట్స్ లో వెనుకబడినటువంటి వాటిని ముందుకు తీసుకొచ్చేటటువంటి పరిస్థితిలో కొంతమేర మెరుగైన స్థితిలో ఉంచే విధానానికి అవకాశం ఏర్పడింది. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అలాగే సచివాలయం ఉద్యోగులు అందరు కూడా పాల్గొన్నారు. ఇందులో ఎస్ పి సి ఐ అకౌంట్స్ కి పోస్టల్ విభాగం నుండి కూడా సహకారమండటం వలన పోస్టల్ లో ఎకౌంట్స్ ఓపెన్ చేయడం దానికి ఆధార్ లింక్ చేయడం మొబైల్ నెంబర్ లింక్ చేయడం వంటి చర్యలు కూడా వెంట వెంటనే చేయడం జరుగుతుంది. కాబట్టి ఎక్కడున్నా కన్సల్ట్ బెనిఫిట్స్ అందరు కూడా ఈ ఎస్ పి సి ఐ అకౌంట్స్ ని యాక్టివేట్ చేసుకోవాల్సిందిగా కోరుతున్నాం అలాగే హౌస్ వర్డ్స్ జియో టాకింగ్ కచ్చితంగా ప్రతి ఇంటిని జియో ట్యాగ్ చేస్తూ రాగల రోజుల్లో ప్రభుత్వం అందించేటువంటి వివిధ రకాల సంక్షేమ ఫలాలలో కీలకంగా వ్యవహరించే అవకాశం ఉంది గనుక ప్రజలందరూ కూడా తాత్కాలికంగా గాని లేదా శాశ్వతంగా గాని బయట ఉన్న వారందరూ కూడా హౌస్ వైఫ్ జియో టాకింగ్ కి సహకరించాల్సిందిగా కోరుతున్నామని ఆయన తెలిపారు.

యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి
రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్కరాజు

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్: ఆధానినీ అరెస్ట్ చేయాలని గోడ పత్రికలు ఈరోజు స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర యువ జన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్కరాజు రామారావు జాతీయ యూత్ కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు, రాష్ట్ర ఇంచార్జ్ మమత నాగిరెడ్డి చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది. శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా యువజన కాంగ్రెస్ సమీక్షా సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వీరు యువతను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంతో పాటు జిల్లా వ్యాప్తంగా గ్రామ మండల స్థాయిలలో యూత్ కాంగ్రెస్ ను బలోపేతం చేయడానికి రాష్ట్ర వ్యాప్తంగా పర్యటనలో భాగంగా ఈరోజు జిల్లా పార్టీ కార్యాలయానికి రావడం జరిగిందన్నారు మహిళ అభ్యున్నతికి ప్రతి మహిళ సాధికారత సాధించే దిశగా కాంగ్రెస్ అడుగులు వేస్తుందన్నారు నిరుద్యోగ సమస్య దేశంలో ఎక్కువగా ఉందన్నారు. నేడు దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చినట్టు నుంచి యువతకు ఉద్యోగాలు లేక నిరుద్యోగత రోజురోజుకు పెరిగిపోతుంది. దాని వల్ల యువత ఉద్యోగాలు లేక మద్యం వైపు మత్తువైపు వెళుతూ బానిస అవుతున్నారన్నారు . ఆదాని పోర్టులలో మత్తు పదార్థాలు అధిక సంఖ్యలో దొరుకుతున్నాయి అన్నారు అదేవిధంగా గత రాష్ట్ర ప్రభుత్వంలో విశాఖ పోర్టులో ఒక కంటైనర్ ద్వారా వందల కేజీల గంజాయి ఏ విధంగా విశాఖపట్నం వచ్చిందో ఇప్పటికీ ఈ కేంద్ర ప్రభుత్వం నిర్ధారణ చేయలేకపోతుందని అన్నారు బిజెపి ప్రభుత్వం జాతీయ సంపదను కార్పొరేట్ చేతుల్లో పెట్టడం వల్ల దేశం అందాగారంలోకి వెళ్లిపోతుందని ఏఐసీసీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ ఏనాడో చెప్పారని అన్నారు ఈరోజు పేపర్ లో మనం చూశాం అమెరికాలో ఆదాని సుమారు రెండు వేల కోట్ల రూపాయలు సోలార్ పవర్ ప్లాంట్ కు లంచం ఇచ్చినట్లు అదే విధంగా రాష్ట్రంలో కూడా గత ప్రభుత్వంలో 200 కోట్లు లంచం ఆదాని అంబానీ ఇచ్చినట్లు తెలుస్తుందన్నారు దీనిపై జెపిసి కమిటీ వేసి అరెస్టు చేయాలన్నారు. కార్యక్రమానికి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పూడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఎం. విద్యాసాగర్,సినీయర్ నాయకులు ఎన్. శ్రీనివాస్, అదేవిధంగా జిల్లాలో ఉన్న ఏడు నియోజకవర్గాల ఇన్చార్జిలు మండల స్థాయి నాయకులు గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ దుకాణాలలో దాడులు

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్: నగరంలో నిషేధిత ప్లాస్టిక్ దుకాణాలలో దాడులు తనిఖీలు ముమ్మరంగా సాగుతున్నాయి. శనివారం నగరంలోని ప్రధాన హెూల్సేల్ ప్లాస్టిక్ విక్రయాల దుకాణాలకు వెళ్లిన ప్రజారోగ్య సిబ్బందికి అధిక మొత్తంలో నిషేధిత ప్లాస్టిక్ విక్రయిస్తున్నట్లు గమనించారు. కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశాలతో, నగరపాలక సంస్థ ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి నేతృత్వంలో పారిశుధ్య పర్యవేక్షకులు బృందం పగడ్బందీగా దాడులు చేపట్టారు. ఆయా దుకాణాలలో ఉన్న ప్లాస్టిక్ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.ఈరోజు మొత్తం 1,200 కేజీల నిషేధిత ప్లాస్టిక్ వస్తువులను స్వాధీన పరచుకుని వాటిని విశాఖపట్నంలోని జిందాల్ గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ కు తరలించారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ నగరంలో ప్లాస్టిక్ వినియోగం కొద్దిగా తగ్గుముఖం పడుతుందన్నారు. విరివిగా దాడులు చేయడం, ప్రజలలో, వినియోగదారుల్లో అవగాహన కల్పించడంతో కొంతమేర మార్పు వచ్చిందని అన్నారు. అయితే ఇంకా సంపూర్ణంగా ప్లాస్టిక్ వినియోగం విక్రయాలు చేపట్టి ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దడమే తమ ధ్యేయమని అన్నారు. బడ్డీ కొట్లు, టిఫిన్ దుకాణాలలో కూడా అరిటాకులు, విస్తరాకులు వినియోగించి టిఫిన్ల విక్రయాలు సాగించడం శుభసూచికమని అన్నారు.

విద్యార్థినిలు శతశాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలి
జిల్లా కోఆర్డినేటర్ టీ.ఎం ఫ్లోరెన్స్

విశాలాంధ్ర-వేపాడ : గురుకుల పాఠశాలలో విద్యార్థినిలు శత శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయ సిబ్బంది కృషి చేయాలని జిల్లా కోఆర్డినేటర్ టీ.ఎం.ఫ్లోరిన్స్ అన్నారు. మండల కేంద్రమైన వేపాడ శివారు బక్కు నాయుడుపేటలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల ఆశ్రమ పాఠశాలను శనివారం ఆమె ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వం విద్యా వ్యవస్థలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విద్యార్థుల ఆధార్ అపార్ జనరేషన్ తో పాటు జె.ఎస్.బి లో విద్యార్థుల డేటా ఎంత వరకు నమోదు చేశారనే విషయంపై పాఠశాల ప్రిన్సిపాల్ ని అడిగి తెలుసుకున్నారు. అలాగే మధ్యాహ్న భోజనంను పరిశీలించి ఆహార పదార్థాలు ఎలా ఉన్నాయని పరిశీలించారు.విద్యార్థులతో సహా పంక్తి బోజనాలు చేసి సంతృప్తి వ్యక్తంచేశారు. ఉపాధ్యాయ సిబ్బంది బోధన పద్ధతినీ పరిశీలించారు. ఉపాధ్యాయుల యొక్క మైక్రో టెస్ట్ లు, వీక్లీ టెస్ట్ లు, అసైన్మెంట్స్, సెల్ఫ్ టెస్ట్ మార్క్స్, పోస్టింగ్ రిజిస్టర్ లు పరిశీలించారు.అలాగే ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో శత శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో ఆమె వెంట పాఠశాల ప్రిన్సిపాల్ ఉషారాణి, వైస్ ప్రిన్సిపల్ లక్ష్మి ఉపాధ్యాయ సిబ్బంది ఉన్నారు.

పార్టీ ఆదేశాలు ధిక్కరిస్తే చర్యలు తప్పవు
మండల టీడీపీ అధ్యక్షుడు స్వామినాయుడు హెచ్చరిక



విశాలాంధ్ర-జామి: తెలుగుదేశం పార్టీకి సంభందించి గజపతినగరం నియోజకవర్గం పరిదిలోని 12 గ్రామాల నేతలు, కార్యకర్తలు ఎంతో క్రమశిక్షణతో పనిచేస్తున్నారని, పార్టీ ఆదేశాలను దిక్కరించి ఇష్టాను సారంగా ప్రవర్తిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని మండల టీడీపీ అధ్యక్షుడు పోలివర్తి స్వామినాయుడు హెచ్చరించారు. శనివారం తన కార్యాలయంలో 12 గ్రామాలకు చెందిన ముఖ్య నేతలతో కలిసి విలేఖరుల సమావేశం నిర్వహించారు. తాము గ్రామాల స్థాయిలో ఎటువంటి పదవులను ఇవ్వలేదని, భీమసింగిలో జొన్నాడ స్వామిబాబు అనే వ్యక్తి తాను పంచాయతీ కన్వీనర్గా చెప్పుకోవడమేకాకుండా వాట్సాప్ గ్రూపులలో మండల కమిటీ ఎవరో తనకు తెలియదని చెప్పడంపై నేతలంతా కలిసి ఖండించారు. మరోసారి ఇలాంటి ప్రకటనలు పెడితే క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈసమావేశంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి దనియాల పైడిరాజు,కొత్తలి సూర్యారావు,కొమ్మినేని శ్రీను, ముకుంద శ్రీను,సబ్బవరపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్య పరిష్కరించకపోతే పోరాటాన్ని ఉద్రిక్తం

విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురుపల్లి మండలములో కర్లాం గ్రామంలో ఉన్న వెంకటరామ పౌల్ట్రీస్‌లో పనిచే స్తున్న కార్మికులకు వేతన ఒప్పందం జూన్ నెలలో చెయ్యాలి నేటివరకు చెయ్యకపోవడముతో సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఏ గౌరీ నాయుడు ఆధ్వర్యంలో పౌల్ట్రీ కార్మికులు గేటు ముందు శనివారం నిరసన తెలియ జేసారు ఈ సందర్భంగా సిఐటీయు ఉపాధ్యక్షలు గౌరీ నాయుడు మాట్లాడుతూ యాజమాన్యం మొండి వైఖరితో ఉంది వేతన ఒప్పందం మాట ఇచ్చిన ప్రకారం నెరవేర్చాలన్నారు గతములో డిప్యూటీ లేబర్ కమిషనర్‌తో పౌల్ట్రీ యాజమాన్యంతో ఒప్పందం కుదిరి నప్పటికి ఇంతవరకు ఎలాంటి పనులు జరగలేదు ఇప్పటికైనా యాజ మాన్యం కార్మికుల సమస్యలు అర్థంచేసుకొని నెరవేర్చాలని కోరారు లేని పక్షంలో మా పోరాటం ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించారు భవిషత్లో ఎలాంటి పరిణామాలు ఎదురు అయినా యాజమాన్యమే బాధ్యత వహిం చాలని తెలియజేసారుకార్యక్రమంలో పౌల్ట్రీ వర్కర్స్ యూనియన్ కార్యదర్సులు ఐ, గురునాయుడు టీ, ఈశ్వరరావు కమిటీ సభ్యులు కార్మికులు పాల్గొన్నారు.

సుందరం మందిరంలో సత్యసాయిబాబా జన్మదినోత్సవం

విశాలాంధ్ర-రాజాం: శ్రీ సత్యసాయిబాబావారి 99వ పుట్టినరోజు పండగ సందర్భముగా ఈరోజు రాజాం అమ్మవారికాలనీ, మెంటిపేట లో ఉన్న శ్రీ సత్యసాయి సేవా సమితి సుందరం మందిరం వారి ఆధ్వర్యంలో ఉదయం 5గం ల నుండి ప్రత్యేక పూజ కార్యక్రమాలు మొదలయ్యాయి. ఉదయం మహానగర సంకీర్తన, మధ్యాహ్నం సుమారు నాలుగువేల మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ, పేదలకు బట్టలు పంపిణీ, సాయంత్రం బాల భవన్ విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు అత్యంత వైభవముగా జరిగినది. మహిళభక్తులు, మందిరం సేవాదళ్ మరియు రాష్ట్ర ఆధ్యాత్మిక సమన్వయ కర్త అయిన శ్రీమతి టీ.అరుణ, రాజాం జోనల్ కో ఆర్డినేటర్ ఎస్.రాజు, కన్వీనర్ ముప్పిడి శ్రీనివాసరావు, సేవాదళ్ కో ఆర్డినేటర్ మానం వెంకటేష్ మహిళా సేవాదళ్ అరసవల్లి ఉమ, యాక్టీవ్ సేవాదళ్ వి.తిరుమలరరావు, శెట్టి ఆదినాయుడు, పులపా శ్రీను ఎస్.తవిటిరాజు పాల్గొన్నారు.

కొరియర్ పేరుతో వచ్చే కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఇంటర్నేషనల్ కొరియర్ స్కామ్' పై వచ్చే ఫోను కాల్స్ పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరుతూ జిల్లా పోలీసుశాఖ ప్రత్యేకంగా రూపొందించిన పోస్టర్లు, వీడియోను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపీఎస్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ- ఇంటర్నేషనల్ కొరియర్ పేరుతో సైబరు మోసగాళ్ళు ప్రజలకు ఫోన్ కాల్స్, వీడియో కాల్స్ చేసి, మోసాలకు పాల్పడుతున్నారని, ఇటువంటి వారి పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని పిలుపు నిచ్చారు. ఈ తరహా కాల్స్, వాట్సాప్ కాల్స్, వీడియో కాల్స్ మరియు లింక్స్ తో సైబరు మోసగాళ్ళు ప్రజలకు ఉచ్చు వేస్తూ, వారిని భయపెట్టి, వారి నుండి డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. సైబరు మోసగాళ్ళు ప్రజల మొబైల్స్ కు ఫోను చేసి తాము ఇంటర్నేషనల్ కొరియర్స్ నుండి మాట్లాడుతున్నామని, మన చిరునామా, ఆధార్ నంబరు, ఫోను నంబరు వంటి కొంత సమాచారాన్ని ముందుగా తెలిపి, మన పేరుతో బుక్కు చేసిన కొరియర్ పార్సిల్ నిషేధిత మాదక ద్రవ్యాలు, అక్రమ వస్తువులు, ఫేక్ పాస్పోర్టు, బంగారం బిస్కెట్లు వంటివి ఉన్నాయని గుర్తించినట్లు, మాదక ద్రవ్యాలను ఇతర దేశాలకు పంపుతున్నారని నిర్ధారణ అయ్యిందని, కేసు కూడా నమోదయ్యిందని, విచారణ నిమిత్తం తాము సూచించిన సుదూర ప్రాంతానికి దర్యాప్తు నిమిత్తం రావాల్సి ఉంటుందని, భయభ్రాంతులకు గురిచేస్తారని జిల్లా ఎస్పీ తెలిపారు. అంతేకాకుండా, సదరు మోసగాళ్ళు ఈ కేసు దర్యాప్తు చేస్తున్న సిబిఐ లేదా టాస్క్ ఫోర్స్ లేదా ప్రత్యేక ఏజన్సీకి చెందిన పోలీసు అధికారులతో మాట్లాడాలని తెలిపి, వేరే వ్యక్తులకు ఫోను కనెక్ట్ చేస్తారని తెలిపారు. తరువాత సైబరు మోసగాళ్ళు తమను ఒక పోలీసు అధికారిగా సీబీఐ అధికారిగా, ఒక ప్రత్యేక దర్యాప్తు సంస్థకు చెందిన వ్యక్తిగా పరిచయం చేసుకొంటూ, తన గుర్తింపు కార్డుగా నకిలీ ఐడి కార్డును పంపి, బుక్ చేసిన పార్సిల్లో మాదక ద్రవ్యాలు, అక్రమ వస్తువులు ఉన్నాయని, కేసు కూడా నమోదయ్యిందని, దర్యాప్తు నిమిత్తం తన వద్దకు రావాల్సి ఉంటుందని భయపెడతారన్నారు. తాము రాలేని పరిస్థితుల్లో ఉన్నామని చెబితే, ఆన్లైనులో కూడా దర్యాప్తుకు హాజరుకావచ్చునని, తమకు ఒక లింకు పంపుతున్నామని, వాటిపై క్లిక్ చేసి, స్కైప్ లో దర్యాప్తుకు హాజరుకావాలని, తాము సూచించిన బ్యాంకు అకౌంట్ కు డబ్బులు పంపాలని సూచిస్తారన్నారు. సైబరు మోసగాళ్ళు పంపిన లింకును క్లిక్చేస్తే, తమ బ్యాంకు సేవింగు ఖాతాల్లోని నగదు చోరీకి గురవుతుందని తెలిపారు. కావున, ప్రజలందరూ ఇటువంటి సైబరు మోసాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఇంటర్ నేషనల్ కొరియర్స్, ఫెడెక్స్, బ్లూడాట్ వంటి కొరియర్ సర్వీసులు, డిజిటల్ అరెస్టు, బిట్ కాయిన్ పేరుతో వచ్చే నకిలీ కాల్స్ ను, వీడియోకాల్స్ నమ్మి, సైబరు మోసాలకు గురికావద్దన్నారు. ఈ తరహా సైబరు మోసగాళ్ల కాల్స్ ను భయపడాల్సిన పని లేదని, ఇటువంటి కాల్స్ కు ప్రజలెవ్వరూ స్పందించ వద్దని, ఆయా నంబర్లు నుండి వచ్చే కాల్స్ ను బ్లాక్ చేసి, సమాచారాన్ని స్థానిక పోలీసు స్టేషనుకు అందించాలన్నారు. సైబరు మోసగాళ్ళు వీడియో కాల్ విచారణ అంటే భయపడవద్దని, విచారణ చేస్తున్నామని చెప్పే వ్యక్తుల వివరాలు, సమాచారాన్ని నిర్భయంగా అడిగి తెలుసుకోవాలని, విచారణ నిమిత్తం అవసరమైతే పోలీసు స్టేషనులోనే కలుద్దామని తెలపాలన్నారు. మీ బ్యాంకు ఖాతా, పాస్పోర్టు, ఆధార్ కార్డు, మొబైల్స్ కు వచ్చే ఒ.టి.పి.లను ఎవ్వరికీ చెప్పవద్దన్నారు. ఈ తరహా నేరాల్లో ఎవరైనా నగదును పోగొట్టు కొన్నట్లయితే 1930 కు లేదా నేషనల్ సైబరు క్రైం పోర్టల్ https://cybercrime.gov.in కు రిపోర్టు చేయాలని ప్రజలను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ కోరారు. ప్రజలను అప్రమత్తం చేసే విధంగా వీడియో రూపకల్పన చేసిన 2వ పట్టణ సిఐ టి. శ్రీనివాసరావు, వీడియోగ్రాఫర్ జి.జగదీష్ ను ప్రత్యేకంగా అభినందించి, ప్రశంసా పత్రాలను, జ్ఞాపికలను అందజేసారు. ఈ పోస్టరు, వీడియో ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ పి.సౌమ్యలత, ఎస్బిసిఐ ఎ.వి. లీలారావు, టిఆర్ చౌదరి, విజయనగరం 2వ పట్టణ సిఐ టి. శ్రీనివాసరావు మరియు సాంకేతిక సహాయాన్ని అందించిన బ్లర్ ఫోటో స్టూడియో వీడియోగ్రాఫర్ జి.జగదీష్ మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా లో గిరిజనులను ఇబ్బందులు పెడుతున్న అటవీ అధికారులు

త్వరలో గిరిజన శాఖ మంత్రి ని కలిసి ఫిర్యాదు చేస్తాం భీశెట్టి

విశాలాంధ్ర విజయనగరం రూరల్ : జిల్లాలో దత్తిరాజేరు మండలం రాజుల రామచంద్రాపురం పంచాయతీ పరిధిలోని ఎస్.టి.కొత్తవలస లో నివాసముంటున్న గిరిజనులను బొబ్బిలి అటవీశాఖ అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి ఆరోపించారు శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా అటవీశాఖ అధికారులు ఎస్.టి.కొత్తవలస లోని జీవనం సాగిస్తున్న గిరిజనులను బెదిరింపులు గురి చేస్తూ వారిని వెంటనే తమ తమ గుడిసెలు తొలగించాలని నోటీసులు ఇచ్చి జేసీబీ తో గుడిసెలు తొలగిస్తామని బెదిరిస్తున్నారని గిరిజనులు లోక్ సత్తా కి అందచేసిన ఫిర్యాదు మేరకు శుక్రవారం ఎస్.టి కొత్తవలస పర్యటించి వాస్తవాలను తెలుసుకుని ఆచ్చర్యపోయామని,గిరిజనులు 40 కుటుంబాలు బ్రతకలేక గడచిన 20 సంవత్సరాలు కిందట వలసవచ్చి కొండ మీద పోడు వ్యవసాయం చేసుకొని బ్రతుకుతుంటే ఇప్పుడు గుర్తుకు వచ్చిన అటవీశాఖ అధికారులు నోటీసులు ఇవ్వడంపై భీశెట్టి మండిపడ్డారు, కనీసం త్రాగునీటి, విద్యుత్తు, రోడ్లు,సౌకర్యాలు లేకుండా బ్రతుకుతున్నారని,అటువంటి వారిని ఆదుకోవాల్సిన అధికారులు ఇలా వ్యవహరించడం సరికాదని త్వరలోనే గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి,జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ లను కలిసి వివరాలు అందచేసి గిరిజనులకు న్యాయం జరిగే వరకూ అండగా ఉంటామని భీశెట్టి తెలిపారు.పర్యటన లో ఇప్పలవలస గోపాలరావు, తాడేపల్లి నాగేశ్వరరావు, బాధితులు గెమ్మలి సన్నీ,మర్రి శ్రీను,భాస్కర్, సురేశ్, సాయి,పెద్ద సంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు.

ముగిసిన మూడు రోజుల రసాయన శాస్త్ర లెక్చర్ సిరీస్ వర్క్ షాప్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయంలోని రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జర్నల్ ఆఫ్ కెమికల్ సైన్సెస్ అవుట్రీచ్ ప్రోగ్రామ్ రసాయన శాస్త్రాలలో అభివృద్ధి అంశంపై మూడు రోజుల వర్క్షాప్ గురువారం ప్రారంభమై శనివారంతో ముగిసింది . ఈ కార్యక్రమంలో దేశంలోని వివిధ విశ్వవిద్యాలయాల నుంచి వచ్చిన రసాయన శాస్త్ర పరిశోధనలు, నూతన పోకడలు, విద్యా సహకారం, విద్యార్థుల పరిశోధనా సామర్థ్యాల అభివృద్ధి వంటి ముఖ్య అంశాలపై లెక్చర్స్ ఇవ్వడం జరిగినది. యూనివర్సిటీ లో జరిగిన ముగింపు సమావేశంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ తంత్రవాహి శ్రీనివాసన్ మాట్లాడుతూ రసాయనిక శాస్త్రం మంచి ఉపాధి అవకాశాలను కలిగి ఉందని పరిశోదకులకు మంచి గుర్తింపు తెచ్చి పెడుతుందని, విద్యార్థి దశ నుంచే దీని పై మక్కువను పెంచుకొని కృషి చేస్తే కచ్చితంగా మంచి శాస్త్ర వేత్తలుగా మారి తాము ఉపాధి పొందడమే కాకుండా దేశాభి వృద్ధి కి దోహదంచేసినవారు అవుతార న్నారు. అనంతరం జర్నల్ ఆఫ్ కెమికల్ సైన్సెస్ ప్రధాన సంపాదకులు ప్రొఫెసర్ ఎస్. నటరాజన్ మాట్లాడుతూ గిరిజన విశ్వ విద్యాలయ విద్యార్థులకు రిసెర్చ్ చేయడానికి,ఎవరైనా రసాయన శాస్త్రంలో పోస్ట్ డాక్ పరిశోదనలు చేయాలనుకొంటే తమ పూర్తి సహాయ సహకారాలను అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని కెమిస్ట్రీ విభాగం అధ్యాపకులు డా. సురేష్ బాబు కె, ప్రొఫెసర్ ఎం. శరత్చంద్ర బాబు, డా. కిశోర్ పడాల నిర్వహించారు. ఈ కార్యక్రమం విద్యార్థులలో పరిశోధనా ఆసక్తిని పెంపొందించడంతోపాటు, రసాయన శాస్త్ర అధ్యయనానికి కొత్త మార్గాలను సృష్టించేందుకు తోడ్పడుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి వివిధ కాలేజీల ఆధ్యాపకులు హాజరుకాగా, ప్రొ. శ్రీదేవి, డా. అనిరుధ్ కుమార్, డా. బొంతు కోటయ్య, ప్రొ. జెఎం. మిశ్రా, ప్రొ. ఎస్. బి. కివాడే తదితర గిరిజన విశ్వవిద్యాలయం అధ్యాపకులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

రాజాం మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-రాజాం: రాజాం మండల పరిషత్ కార్యాలయంలో శనివారం సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. స్థానిక ఎంపీడీవో శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, ఎంపీపీ శ్రీమతి లావేటి సులోచన, జడ్పిటిసి బండి నరసింహులు, ఎమ్మార్వో కృష్ణంరాజు, ఎంఈఓ ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు. ఆయా శాఖల అధికారులు తమ తమ శాఖల ద్వారా మండల అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి అందిస్తున్న సేవలను వివరించారు. ఈ సమావేశానికి ముఖ్యమైన శాఖల అధికారులు గైర్హాజరు కావడంతో సమావేశం తూతూ మంత్రంగా కొనసాగింది.

కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలి

తహసిల్దార్ కూర్మనాద్ కు సిటూ

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో కార్మికులకు కనీస శాతం 26000 అమలు కోసం, రైతు పండించే పంటలకు గిట్టుబాటు ధర చట్టం , నాలుగు లేబర్ కోడ్లు, విద్యుత్ సవరణ చట్టం రద్దు , గౌతమ్ ఆదాని కుంభకోణం పై జేపీసీ విచారణ జరిపించాలని , ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకం ఆపాలని కోరుతూ దేశ వ్యాప్త పిలుపులో భాగంగా స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి తహసిల్దార్ కుర్మానాథ్ కి వినతి పత్రం సమర్పిం చారు. ఈ సందర్భంగా సీఐటీయూ నగర అధ్యక్షులు ఏ. జగన్ మోహన్ రావు, జిల్లా కమిటీ సభ్యులు కే. గురుమూర్తి, అంగన్వాడి యూనియన్ నాయకులు సుశీల మాట్లాడుతూ నిత్యావసర సరుకుల ధరలు మండిపోతున్నా కార్మికుల వేతనాలు పెరగటం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. గత 15 15 సంవత్సరాలుగా కనీస వేతనాల చట్ట సవరణ జరగలేదని, ఈ వేతనాలతో ఎలా బ్రతకాలని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను ప్రసినిస్తున్నాం. ఉచితంగా బూములు ఇచ్చి సింగిల్ విండో లో అనుమతులు ఇచ్చిన పరిశ్రమలు పెట్టటానికి కార్పొరేట్లు ముందుకు రావడం లేదని, ఉన్న పరిశ్రమలు మూత పడుతున్నాయని , అందుకు ప్రజల్లో కొనుగోలు సెక్తి లేకపోవటమే కారణమని, ధరల కు అనుగుణంగా కార్మికుల నిజవేతనాలు పెరగాలని , 26000/- లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గౌతమ్ అధాని వేల కోట్లు కుంభకోణం చేశారని , లేని సంపద ఉన్నట్లు చూపించి ప్రభుత్వ రంగ సంస్థల ను కొల్లకొట్టారని, జెపిసి విసారణ జరపాలని తెలిపారు. రైతు పండించే పంట లకు గిట్టుబాటు ధర చట్టం చేస్తామని 2021 లో హామీ ఇచ్చిన మోడీ మాట తప్పారని, ఉపాధి హామీ నుంచి 6 కోట్ల మంది లబ్ధి దారుల సంఖ్య ను తగ్గిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నవంబర్ 26 న విజయనగరం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం తహసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పలువురు అంగన్వాడి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

డాగ్ స్క్వాడ్ బృందాలతో పట్టణంలో ఆకస్మిక తనిఖీలు

ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : పట్టణంలో గంజాయి, యితర మాదక ద్రవ్యాల నియంత్రణలో భాగంగా ఆకస్మికంగా డాగ్ స్క్వాడ్ బృందాలతో ఆకస్మిక తనిఖీలను చేపట్టినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, వన్ టౌన్ ఇంచార్జీ సిఐ ఎల్.అప్పల నాయుడు, వన్ టౌన్ ఎస్సై లు, సిబ్బంది పట్టణంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. పట్టణంలో రద్దీగా ఉండే రైల్వే స్టేషన్, బస్టాండ్ ప్రాంతాలను, షాపులను పోలీసు బృందాలు, పోలీసు జాగిలాలు తనిఖీ చేశాయి. గంజాయి అక్రమ రవాణాను మరింత కట్టుదిట్టంగా నియంత్రించుటలో భాగంగా ఈ బృందాలు ఆకస్మిక తనిఖీలు ఏకకాలంలో చేపట్టాయని జిల్లా ఎస్పీ తెలిపారు. సెక్యూరిటీ ఆర్ఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్నిఫర్ డాగ్స్ ప్రయాణికుల బ్యాగులు, మూటలను, అనుమానస్పద పార్సెల్స్ వాసన చూసి, వాటిని తనిఖీ చేశాయి. రైల్వే స్టేషన్ ప్లాట్ ఫాం పై ప్రయాణికుల బ్యాగులు, మూటలను, షాపులను తనిఖీ చేసి, వాటిలో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు ఏమైనా ఉన్నాయా? అన్న విషయాన్ని నిర్ధారించుకొని, వాటిని తిరిగి అప్పగించారు. రైల్వే స్టేషన్ పై ఉన్న అన్ని ప్లాట్ ఫామ్స్ ను, పార్శిల్ ఆఫీసు వద్ద ఉన్న పార్శిల్స్ ను డాగ్ స్క్వాడ్ బృందాలు, పోలీసు బృందాలు తనిఖీ చేశాయి.
అదే విధంగా ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రాంతంలో బస్సుల గురించి వేచి ఉన్న ప్రయాణికుల బ్యాగులు, మూటలు, యితర వస్తువులను, షాపులను పోలీసు బృందాలు, జాగిలాలు తనిఖీ చేశాయి. అనంతరం, ఆర్టీసీ కాంప్లెక్స్ పరిధిలోని పార్శిల్ ఆఫీసు వద్ద బయట ఉన్న మూటలను, పార్సిల్స్ ను డాగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీ చేసాయి. గంజాయి, యితర మాదక ద్రవ్యాల అక్రమ రవాణా నియంత్రణలో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆకస్మిక తనిఖీలు చేపట్టామని విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు తెలిపారు. ఈ ఆకస్మిక తనిఖీల్లో విజయనగరం వన్ టౌన్ ఇన్చార్జి సిఐ ఎల్.అప్పల నాయుడు, ఎస్సై లు నరేష్, అశోక్ కుమార్, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కోళ్ళకు ధన్యవాదాలు

గిరిజన కార్పొరేషన్ డైరెక్టర్ డి.లక్ష్మి

విశాలాంధ్ర-వేపాడ: తెలుగుదేశం పార్టీకి చేసిన సేవలకు గుర్తింపు గాను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్థానిక ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి కృషితో రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ డైరెక్టర్గా నన్ను నియమించడం అభినందనీయమని వేపాడ మండల మాజీ ఎంపీపీ దాసరిలక్ష్మి అన్నారు. ఈ మేరకు శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారిని శనివారం లక్కవరపు కోటలోని తన స్వగృహంలో గిరిజన కో-ఆపరేటివ్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి లక్ష్మీ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచం అందించి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు మండల ప్రధాన కార్యదర్శి కోట్యాడ రమణమూర్తి, జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జొన్నపల్లి సత్తిబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు గొర్రిపోటు రాము, గోలగాన కృష్ణమూర్తి, గుంటపల్లి దేముడు నాయుడు, నిరుజోగి అమ్మతల్లి నాయుడు,కోటాన అప్పలనాయుడు,జొన్నపల్లి రమణ, మహిళ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రెల్ల రాల్చు పురుగు నివారణపై అవగాహన కల్పించండి

విశాలాంధ్ర-శృంగవరపుకోట టౌన్ : రెల్ల రాల్చు పురుగు నివారణకు వి ఏ ఏ లు రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ సహాయ సంచాలకులు ఎల్. విజయ ఆదేశించారు. శనివారం పట్టణంలోని రైతు భరోసా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. పంటలకు ఏదైనా తెగుళ్ళు వస్తే వాటిని ఫోటో తీసి ఎన్పిఎస్ ఎస్ యాప్ లో పెడితే నివారణ చర్యలు గురించి తెలియజేస్తుందని అన్నారు. అదేవిధంగా విత్తన శుద్ధి వాటి ఉపయోగాలు. రెల్ల రాల్చు పురుగు నివారణకు రైతులకు సమావేశాలు పెట్టి తెలియజేయాలని గ్రామ వ్యవసాయ సంచాలకులకు శిక్షణ ఇచ్చామని తెలిపారు ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలో గల ఐదు మండలాల మండల వ్యవసాయ అధికారులు, కె భారతి తదితరులు పాల్గొన్నారు..

శ్రీ భగవాన్ సత్య సాయి బాబా 99 వ జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర-దెంకాడ: మండల కేంద్రంలో దెంకాడ శ్రీ భగవాన్ సత్య సాయి బాబా 99 జయంతి ఉత్సవాలను శనివారం బాబా ఆలయంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సత్య సాయి బాబా మందిరంలో ఉదయం నుండి స్వామివారికి నిత్య పూజలను నిర్వహించారు ఈ సందర్భంగా భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు వృద్దులకు దుప్పట్లు పంపిణీ చేశారు అనంతరం పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేస్తారు సాయంత్రం దీపారాధనతో కార్యక్రమాన్ని ముగించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రదీప్ రాజు రొంగలి కనక సింహాచలం సబ్బవరం సూరి నాయుడు వల్లంట్ల సూర్యనారాయణ(కోటి) సత్య సాయి సేవ సమితి సభ్యులు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటర్ల నమోదుకు డిసెంబర్ 9 గడువు

డిసెంబర్ 30 న తుది ఓటర్ల జాబితా ప్రచురణ

కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ఉత్తరాంధ్రా ఉపాధ్యాయ నియోజకవర్గంకు సంబంధించి ఓటర్ల జాబితా లో క్లెయిమ్స్, అభ్యంతరాలను డిసెంబర్ నెల 9 లోగా సమర్పించవలసి ఉంటుందని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు. అదే విధంగా కొత్తగా ఓటర్ల నమోదు కోసం ఫారం 7 ద్వారా, సవరణల కోసం ఫారం 8 ద్వారా డిసెంబర్ 9 లోగా దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. శనివారం కలెక్టర్ తన ఛాంబర్ లో రాజకీయ పక్షాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఉపాధ్యాయ నియోజకవర్గం కు సంబంధించి డ్రాఫ్ట్ రోల్ ప్రచురణ నవంబర్ 23 న జరుగుతుందని, డిసెంబర్ 9 లోగా క్లెయిమ్స్ , అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందని పేర్కొన్నారు. డిసెంబర్ 25 లోగా క్లెయిమ్స్, అభ్యంతరాల పరిష్కారం ఉంటుందని, డిసెంబర్ 30 న తుది ఓటర్ల జాబితా ప్రచురణ జరుగుతుందని తెలిపారు. జిల్లాలో నవంబర్ 23 నాటికీ 3425 మంది ఓటర్లు ఉండగా వీరిలో పురుషులు 2164 మంది , స్త్రీ ఓటర్లు 1261 మంది ఉన్నారని తెలిపారు. ప్రతి మండలం లో ఒక పోలింగ్ కేంద్రం చొప్పున ఉంటుందని, విజయనగరం కు సంబంధించి 3 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని తెలిపారు. సమావేశంలో డి.ఆర్.ఓ శ్రీనివాస మూర్తి , ఎన్నికల సూపరింటెండెంట్ భాస్కర్ రావు , టిడిపి నుండి ఐ.వి.పి రాజు, బి.జి.పి నుండి సి హెచ్ అప్పా రావు , కాంగ్రెస్ నుండి సతీష్ కుమార్, వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ నుండి నరసింహ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి కి నక్షత్ర హారతి

విశాలాంధ్ర విజయనగరం టౌన్ : కార్తీక మాసం శనివారం సందర్భంగా పట్టణం లోని రింగ్ రోడ్ శ్రీ కళ్యాణ వేంకటేశ్వ రస్వామి ఆలయానికి తెల్లవారుజామునుండి భక్తులు పోటెత్తారు. ఉదయం శ్రీ స్వామి వారికి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. సాయంత్రం నక్షత్రహారతి సేవా నిర్వహించారు. ఆలయ అర్చకులు పి.సంపత్ కుమారా చార్యులు , శ్రీ మన్నారాయణాచార్యులు పాల్గొన్నారు.శ్రీశ్రీనివాస సేవా సంఘం ఆధ్వర్యంలో ఈకార్యక్రమం జరిగింది.

15వేల టీడీపీ సభ్యత్వాల నమోదుకు కృషిచేయాలి

మండల టీడీపీ అధ్యక్షుడు కర్రోతు సత్యనారాయణ

విశాలాంధ్ర-భోగాపురం: మండలంలో ఏడువేల పైచిలుకు టిడిపి సభ్యత్వాలు పూర్తిచేసుకుని 15వేల సభ్యత్వాల వైపునకు వడివిడిగా అడుగులు పడుతు న్నాయని మండల టిడిపి అధ్యక్షుడు కర్రోతు సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు. శనివారం రెడ్డి కంచెరు గ్రామంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భోగాపురం మండలానికి 15వేలు సభ్యత్వాలు చేయాలనీ లక్ష్యాలు ఉన్నాయన్నారు. ఇప్పటికి ఏడు వేలు సభ్యత్వాలు నమోదు చేయడం జరిగిందన్నారు. మండల నేతలు, కార్యకర్తలు, అభిమానులు 15 వేలు సభ్యత్వాలు పూర్తీ చేయడానికి కృషిచేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ కార్యదర్శి బైరెడ్డి రామకృష్ణ రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు బైరెడ్డి చిట్టి బాబు, నెల్లిమర్ల నియోజకవర్గం మీడియా ఇన్చార్జి మౌలివర్మ , కిషోర్ కుమార్ రెడ్డి సీరపు దుర్గారావు మరియు తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి పైపుల లీకులు...!

-వృధాగా పోతున్న మంచినీరు - పట్టని అధికారులు

విశాలాంధ్ర-వంగర : మెట్ట మగ్గూరు గ్రామం వద్ద మంచినీటి పైపుకు లీకులు ఏర్పడి గత 10 రోజులుగా వ్యర్థంగా మంచినీరు బయటకు పోతుంది.ఇన్నిరోజులుగా మంచినీరు బయటకు పోవటమే కాకుండా, ఆ నీరు వల్ల ఆ వీది కూడా కూడా బురద మయంగా తయారైన నూసంబంధిత అధికారులు పట్టించుకోవటం లేదన్న ఆరోపణలు న్నాయి.ఈ లీకులు రోజు,రోజు కు పెద్దవిగాతయాజి రైతే మండలం లో రెండు మగ్గూరు గ్రామాలకు,ఓని అగ్రహారం, సంగాం గ్రామాలకు తాగునీరు సరఫరా నిలిచిపోయే ప్రమాద ముంది.చిన్న లీకులు సమయంలో అవసరమైన మరమ్మతులు చేసి,మంచి నీటి సరఫరా కు ఇబ్బంది లేకుండా చూడాలని ఆయా గ్రామాల ప్రజలుకోరుచు న్నారు. మగ్గూరు గ్రామం వద్ద గల కొండ మీదను గత పదేళ్ళ క్రితం రూ. 10 లక్షలుతో మంచినీటిపథకాన్ని ఏర్పాటు చేశారు.ఈ పథకం వల్ల వంగర,రేగిడి మండలాల్లో సుమారుగా 20 గ్రామాలకు నీటి సరఫరా జరుగుతుంది.